## ఇరాన్ సుప్రీం లీడర్‌ను హతమారిస్తేనే యుద్ధానికి ముగింపు

ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఇరు దేశాల ప్రజలు ఆందోళనగా ఉన్నారు.ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇరాన్ యుద్ధం గురించి పలు విషయాలను పంచుకున్నారు. టెహ్రాన్‌పై టెల్‌అవీవ్ చేస్తున్న దాడులను ఆయన సమర్థించారు. ఇరుదేశాల మధ్య సంఘర్షణను పెంచేకంటే త్వరగా యుద్ధాన్ని ముగించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ లక్ష్యంగా ఇజ్రాయెల్ పథకం రచించిందని, అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టెల్‌అవీవ్ ప్లాన్‌ను తిరస్కరించాడని మీడియాలో వార్తలు వచ్చాయి. అలా చేయడం వల్ల ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య పరిస్థితి దారుణంగా తయారవుతుందని అందుకే ట్రంప్ వీటో చేశారట. ఇరానీయన్లు ఒక్క అమెరికా పౌరుడినైనా చంపలేదు కాబట్టి అటువంటిది జరిగేవరకు.. రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకోం అని అని ఓ అమెరికా అధికారి వ్యాఖ్యానించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహు తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం సంతరించుకుంది."చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఇరాన్ అస్థిరపరిచే శక్తిగా మారింది. అర శతాబ్దంగా ఇరాన్ పాలనతో ప్రతిఒక్కరూ భయపడేవిధంగా సంఘర్షణ వ్యాపించింది. సౌదీ అరేబియాలోని ఆరామ్‌కో చమురు క్షేత్రాలపైనా దాడులు జరిగాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాప్తి, విధ్వంసం, వ్యవస్థలను బలహీనం చేయడం పెరిగి పోయింది" అని నెతన్యాహు అన్నారు.ఇరాన్ అణు లక్ష్యాలు ప్రపంచానికి ప్రమాదకరమని నెతన్యాహు అభివర్ణించారు. "మేము కేవలం మా శత్రువుతో మాత్రమే యుద్ధం చేయడం లేదు. వారు ఇజ్రాయెల్‌కు, అమెరికాకు మరణం అని నినాదాలు చేస్తున్నారు. మేము సైతం వారి దారిలోనే నడుస్తున్నాం. ఇది త్వరలో అమెరికాకు కూడా చేరుతుంది. ఇరాన్ చేపట్టిన 'శాశ్వత యుద్ధం'ను అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. ఇరాన్ చేపట్టిన శాశ్వత యుద్ధం ప్రపంచాన్ని అణు విపత్తు వైపు నెడుతోంది. అయితే దురాక్రమణను అంతం చేయడం, దుష్ట శక్తులకు ఎదురించి పోరాడడం ద్వారా ఇజ్రాయెల్ దాన్ని అడ్డుకుంటోంది" అని నెతన్యాహు అన్నారు.మరోవైపు ఇరాన్ అణు కార్యక్రమం, శాస్త్రవేత్తలను లక్ష్యంగా చేసుకొని వారిని 'హిట్లర్ అణు బృందం'గా నెతన్యాహు పోల్చాడు. వారితో ప్రపంచానికి పెను ముప్పు పొంచి ఉందన్నారు. 'ఈరోజు టెల్ అవీవ్, రేపు న్యూయార్క్ కావొచ్చు' అని అన్నారు. తన అభిప్రాయం ప్రకారం ఇరాన్ దృష్టిలో అమెరికానే తొలి లక్ష్యం అని తెలిపారు.మరోవైపు ఇరాన్ దౌత్య చర్యలను నెతన్యాహు తోసిపుచ్చారు. అవి తప్పుదారి పట్టించేవన్నారు. వారు అబద్ధాలు, మోసంతో నకిలీ చర్చలను కొనసాగించి అమెరికాను ఇరకాటంలో పెట్టాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇరాన్ ఉద్దేశాలపై ఇజ్రాయెల్‌కు కచ్చితమైన నిఘా ఉందన్నారు. ఇరాన్ పెంచుతున్న క్షిపణుల తయారీ, అణు కార్యక్రమం కేవలం ఇజ్రాయెల్‌కు మాత్రమే ముప్పు కాదని, అరబ్ దేశాలు, యూరప్, అమెరికాకు సైతం ముప్పే అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచినందుకు అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొన్నిసార్లు దుష్ట శత్రువుకు వ్యతిరేకంగా పోరాడాలి. దాన్ని అమెరికా ప్రజలు సహజంగానే అర్థం చేసుకుంటారు. అమెరికా అధ్యక్షుడు సైతం దాన్ని అర్థం చేసుకున్నారు. అందుకు అండగా నిలబడ్డారు అని నెతన్యాహు పేర్కొన్నారు.మరోవైపు ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో ఖమేనీ కుటుంబంతో కలిసి తలదాచుకున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి 'వెస్ట్‌ఫెస్ట్' పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. "సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు" అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## లోకేష్ రాజకీయ భవిష్యత్తును సీఎం చంద్రబాబు నాశనం చేస్తున్నాడు

రాష్ట్ర సీఎం అని పలువురు నేతలు బహిరంగంగానే చర్చించుకుంటారు.ఇదే విషయంపై హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఓ సమావేశంలో ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. లోకేష్ రాజకీయ భవిష్యత్తును సీఎం చంద్రబాబు నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు.ఇప్పటికే మూడు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఇంకా ఎందుకు ఆ పదవిలో కొనసాగడం అని ప్రశ్నించారు. చంద్రబాబు తర్వాత పదవిలోకి జూనియర్ ఎన్టీఆర్ అయితే రాలేదు కదా.. అని ప్రశ్నించారు. వీలైనంత తొందరగా నారా లోకేష్ కు పార్టీ, సీఎం బాధ్యతలు అప్పగించాలని లేకుంటే అతని రాజకీయ భవిష్యత్తు చిక్కుల్లో పడిపోతుందని ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల నుంచి విరమించుకుని, ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కు బాధ్యతలు అప్పగించాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన సూచన చేశారు.

## అమరావతిపై కొందరు విషం కక్కుతున్నారు

అసభ్యకరంగా మాట్లాడుతున్నారు' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'తల్లికి, చెల్లికి ఎలాంటి గౌరవం ఇవ్వాలో కూడా తెలియని పరిస్థితిలో కొందరున్నారు. ఇది చాలా బాధాకరం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావాలనేదే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆలోచన . వికసిత్ భారత్ కలలు సాకారం కావాలంటే వికసిత్ రాష్ట్రాలు కావాలి. పాకిస్థాన్‌లో ప్రభుత్వం, ఉగ్రవాద సంస్థలు సమాంతర పాలన సాగిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ తీవ్రవాదంపై భారతదేశ వాణిని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నా. ప్రపంచంలో అనేక దేశాలు ఉగ్రవాద కార్యకలాపాలతో బాధపడుతున్నాయి. ఇదే విషయాన్ని దౌత్య పర్యటనలో ఆయా దేశాలకు స్పష్టం చేశాం' అని పురందేశ్వరి అన్నారు.

## 'ఏడాదంతా మోసమే.. అంతా అభూత కల్పనే'

తిరుపతి: అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉందని విమర్శించారు తిరుపతి, చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడుడ భూమన కరుణాకర్‌రెడ్డి. తమ నాయకుడు వైఎస్ జగన్.. రూ. 2 లక్షల 80 కోట్లు డీబీటీ రూపంలో ప్రజలకు నేరుగా అందిస్తే అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశాడన్నారు. 'జగన్ అంటే నమ్మకం–చంద్రబాబు అంటే మోసం' అనే పుస్తకాన్ని భూమన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్‌కే రోజా, ఎమ్మెల్సీలు సిఫాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎమ్మెల్యే సునీల్, విజయానందరెడ్డి, నూకతోటి రాజేష్, తిరుపతి పార్లమెంట్ పరిశీలకుడు చవ్వా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా భూమన మాట్లాడుతూ.. 2 కోట్ల 7 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇవ్వకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇస్తామని చెప్పిన వ్యక్తి.. ఈ రోజు మోసం చేసిన విషయం కళ్లకు కనపడుతోందన్నారు. 30 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం మోసం. రైతులకు రూ. 20 వేలు ఇస్తామని మోసం. తల్లికి వందనపై ప్రశ్నించే వాళ్లకు బెదిరింపులు. ఈ ఏడాది మొత్తం మోసాలు చేశాడు.. ఒక అభూత కల్పనతో మోసగించాడు. వైఎస్సార్‌సీపీ వాళ్లపై దాడులు చేయించి కేసులు పెట్టి జైల్లో పెట్టించాడు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు పొడిచారు' అని భూమన ధ్వజమెత్తారు.

## అక్కడ నువ్వేం చేస్తున్నావో నాకు తెలుసు

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా మాజీ మంత్రి పేర్ని నానిపై విరుచుకుపడ్డారు. తన కుటుంబంపై గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన కక్ష సాధింపు చర్యలను ఏకరవు పెడుతూ, పేర్ని నాని వ్యక్తిగత ప్రవర్తనపై సంచలన ఆరోపణలు చేశారు. "నా భార్యపై 10 కేసులు, నా కోడలిపై 2 కేసులు, నా కుమారుడిపై లెక్కలేనన్ని కేసులు పెట్టారు. పేర్ని నానీ, నీ భార్యను ఎవరూ దూషించలేదు. కానీ నా భార్యను ఏవిధంగా దూషించారో నాకు తెలుసు, ఆ బాధ నాకూ ఉంది. గెస్ట్‌హౌస్‌లో నువ్వేం చేస్తున్నావో కూడా నాకు తెలుసు" అంటూ జేసీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేర్ని నానిని ఉద్దేశించి, "పేదల బియ్యాన్ని అక్రమంగా సరిహద్దులు దాటించిన నువ్వా మాట్లాడేది?" అని తీవ్ర ఆరోపణలు చేశారు. తాను అన్ని ఆధారాలతో సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు కూడా చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. "ఇదే నా సవాల్. మేధావులకు కూడా చెబుతున్నా" అంటూ తన వాదనకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కోర్టు స్టేలు ఉన్నప్పటికీ తాడిపత్రికి వస్తామని వైసీపీ నేతలు అంటున్నారని, తాము కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకున్నప్పుడు ఆ విషయం వారికి తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి సంయమనం కోల్పోతే వైసీపీ నేతల పరిస్థితి దారుణంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించి, సంయమనంతో వ్యవహరిస్తున్నారని, ఆయన వైసీపీ నేతలపై దృష్టి సారిస్తే పరిస్థితి మరోలా ఉంటుందని జేసీ హెచ్చరించారు.

## చీమకు కూడా హాని చేయని వ్యక్తిని అరెస్ట్ చేయడం దుర్మార్గం

తమ పార్టీ శ్రేణులను పోలీసులతో అణచలేరన్నారు.గుంటూరు జిల్లా జైలు నుంచి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరరావు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చీమకు కూడా హాని చేయని కొమ్మినేనిని జైలులో పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వార్తలు రావడం లేదని కొమ్మినేనిపై కక్ష కట్టారని ఆరోపించారు. పోలీసులు అరెస్ట్ చేసిన సమయంలో కొమ్మినేని, కృష్ణంరాజుపై అమరావతి ప్రాంత ప్రజల ముసుగులో టీడీపీ గుండాలు దాడి చేసేందుకు ప్రయత్నం చేశారని మండిపడ్డారు. చీకటి పడిన తర్వాతే కొమ్మినేని విడుదల చేయాలని జైలు అధికారులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆదేశాలు ఇచ్చారని అంబటి ఆరోపించారు.కాగా అమరావతి మహిళలను కించపర్చిన కేసులో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం జైలు నుంచి ఆయన రిలీజ్ అయ్యారు.

# తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు ఇస్తాం

రాష్ట్రంలోని 70.11 లక్షల మంది రైతులకు చెందిన 1.49 లక్షల ఎకరాల సాగు యోగ్యమైన వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు విడుదల చేస్తూ కంప్యూటర్ బటన్ నొక్కారు. కేవలం 9 రోజుల్లో రైతులందరికీ మొత్తం రూ.9 వేల కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. తొలిరోజు సోమవారం 2 ఎకరాల లోపు 41,25,289 మంది రైతులకు రూ.2,349.83 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. 39.16 లక్షల ఎకరాలకు గాను ఈ డబ్బులు జమయ్యాయి. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రాష్ట్రంలోని 1,034 వేదికల్లో కొత్తగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రైతు భరోసా గురించిన ప్రకటన చేశారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

పదేళ్లలో వ్యవసాయాన్ని నీరుగార్చారు..

గడిచిన పదేళ్ల కాలంలో వ్యవసాయాన్ని నీరుగార్చారు. వరి వేస్తే ఉరే అని, వడ్లు కొనలేం అని పెద్దాయన చెప్పాడు. మేం పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఇవ్వాలని సంకల్పించి దొడ్డు ధాన్యంకు బదులు సన్న ధాన్యం పండించమని రైతులను కోరాం. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించాం. ఈ మేరకు రైతులు సన్న వడ్లు పండిస్తే, సన్న బియ్యం పేదల కడుపు నింపుతున్నాయి. రాష్ట్ర రైతులు ఈ ఏడాది దేశంలోనే అత్యధికంగా 2.80 కోట్ల టన్నుల ధాన్యాన్ని పండించారు.

రూ.1,29,000 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు

సర్పంచులు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అంటున్నారు. మేం అధికారంలోకి వచ్చే నాటికే సర్పంచుల పదవీ కాలం ముగిసింది. కాంట్రాక్టర్లకు మరో రూ.60 వేల కోట్లు బకాయిలు పెట్టారు. మొత్తంగా రూ.1,29,000 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంటు డబ్బులు వాడుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ రూ.12 వేల కోట్లు బకాయి పెట్టి పోయారు.

పదేళ్లలో రూ.8 లక్షల 20 వేల కోట్ల అప్పు మా నెత్తిపై మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసంలోకి నెట్టి పోయినా, ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ సరి చేసుకుంటూ వస్తున్నాం. ఎన్ని కష్టాలు ఉన్నా రైతులకు పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించుకున్నాం. మంత్రులందరితో చర్చించి రైతులందరికీ 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు వారి ఖాతాల్లో వేయాలని నిర్ణయించాం.

రైతు ఆశీర్వాదంతోనే ఏదైనా సాధ్యం

వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, చివరకు ముఖ్యమంత్రి అయినా రైతు ఆశీర్వాదం ఉంటేనే అది సాధ్యపడుతుంది. కుర్చీ బలంగా ఉంటుంది. అందుకే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం. రైతును రాజును చేయడం, వ్యవసాయాన్ని పండుగ చేయడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో రెండు విడతలుగా రుణమాఫీ కింద రైతులకు ఇచ్చింది రూ.17 వేల కోట్ల లోపే. ఊళ్లళ్ల పెళ్లిళ్లలో ఎక్కువ కట్నాల కోసం పిలగాని తండ్రులు కార్లు, మేడలు చూపించినట్లు..పెద్దాయన రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఆనాటి గాయాలు మానలేదు. అయినా రైతుల కోసం రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, రైతుబీమా, బోనస్ కింద 18 నెలల్లోనే రూ.1,01,720 కోట్లు ఖర్చు చేశాం. ఇంత తక్కువ సమయంలో అంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చు చేసిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. దీనిపై గ్రామ సభలు పెట్టి చర్చిద్దాం. ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 24 గంటల్లో డబ్బులు జమ చేశాం. ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చాం. రైతులకు మేలు చేసేందుకే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.

చావుల పునాదుల మీద రాజకీయం చేస్తున్నారు

రాష్ట్రంలో రైతుల కోసం, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోంది. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళుంటే..మొన్ననే వచ్చాడు పిలగాడు కుదురుకోనిద్దాం అని లేకుండా రాజకీయం చేస్తున్నారు. విద్యార్థులు, రైతులు చనిపోతే సంతోష్తున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆనందం పొందుతున్నారు. చావుల పునాదుల మీద రాజకీయం చేస్తున్నారు. నేను ఎవరినీ కలవకుండా ఫాం హౌస్‌లో లేను. అయినా రాజకీయం చేస్తూ విమర్శలు చేస్తున్నారు.

విద్యార్థులు జొన్న రొట్టెలు తినాలి

చిన్నప్పుడు మా ప్రాంతంలో కందులు, బుడమ కాయలు (దోసకాయలు) పండేవి. దోసకాయ కందిపప్పు కూరను జొన్నరొట్టెతో తింటే ఎంతో కమ్మగా ఉండేది. మటన్, చికెన్ కూడా పనికిరాదు. విద్యార్థులు జొన్నరొట్టెలు తినండి. మీ బట్టలు మీరే ఉతుక్కోండి. ఏ సిక్స్ ప్యాక్ ఎక్సర్‌సైజ్‌లు పనికిరావు. వరి ఒక్కటే కాదు. కూరగాయలు, కందులు, పెసర్లు వంటి మిల్లెట్లు పండించాలి. రైతులకు సబ్సిడీతో పనిముట్లు ఇస్తాం. అధునాతన పంటలు కాదు.. తాతలు, తండ్రులు పండించిన పంటలను మళ్లీ పండించాలి. కూరగాయలు పండిస్తే హైదరాబాద్‌లో అమ్ముకోవచ్చు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు అనుభవజ్ఞులైన రైతులతో రైతు వేదికల వద్ద పాఠాలు చెప్పించండి. భూమి రైతుకు ఆత్మగౌరవం.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది. హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కీలక సమావేశం నిర్వహిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు, రైతు భరోసా వంటి ముఖ్య అంశాలపై మంత్రులతో చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రస్తుతం జరుగుతున్న సమావేశం తర్వాత ఓ క్లారిటీ వస్తుందని మంత్రి సీతక్క ముందుగానే హింట్ ఇవ్వడంతో.. రాష్ట్రంలో జరగనున్న లోకల్ బాడీ ఎలెక్షన్స్ వివరాలపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకున్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాలు, అనుభవం ఉన్న వైద్యులు, సేవా దృక్పథం ఉన్న సిబ్బంది ఉన్నారు. సర్కారు దవాఖానలో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం మాత్రమే ఇప్పుడు కావాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని ఆ నమ్మకాన్ని కలిగించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నా అభినందనలు' అని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.

# సంతోషిస్తున్నా.. గర్విస్తున్నా

వేదిక కావడం సంతోషంగా ఉందని, గర్విస్తున్నానని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయి మహిళ క్రికెట్లను విశాఖకు వస్తున్నారని, వారందరిని స్వాగతిస్తున్నామన్నారు. ఇది ఆంధ్ర క్రికెట్ ప్రయాణంలో ఒక మైలు రాయి అని చెప్పారు. కొత్తతరం అమ్మాయిలు ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు ఇది అవకాశమని, కేవలం క్రీడా కార్యక్రమం కాదని చెప్పారు. ప్రపంచ క్రికెట్‌కు ఏపీ వేదిక కావడం... క్రీడల పట్ల ఎక్కువ మక్కువ ఉన్న వ్యక్తిగా సంతోషిస్తున్నానని నారా లోకేశ్ చెప్పారు. ఈ మేరకు నారా లోకేశ్ ఇంగ్లీష్‌లో ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమానికి వేదిక కానుంది. భారత్ లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు రాష్ట్రం ఆతిథ్యమివ్వనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లోని కొన్ని మ్యాచ్‌లు విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్ర క్రీడారంగ ప్రగతిలో ఒక కీలక ఘట్టమని, యావత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు.మంత్రి నారా లోకేశ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ మహిళా క్రికెటర్లను విశాఖలోని ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన ఏసీఏ–వీడీసీఏ స్టేడియం స్వాగతించనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయమని, రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవంగా దీనిని పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఒక క్రీడా కార్యక్రమంగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న బాలికలు పెద్ద కలలు కనడానికి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అడ్డంకులను అధిగమించడానికి ఈ ఈవెంట్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.యువజన సాధికారత, క్రీడల పట్ల తనకు ప్రగాఢమైన ఆసక్తి ఉందని గుర్తు చేస్తూ, ప్రపంచ క్రికెట్ వేదికపై ఆంధ్రప్రదేశ్ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల తాను అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాభిమానులందరూ ఏకతాటిపైకి వచ్చి, స్టేడియాలను నింపి, భారత మహిళా జట్టుకు (ఉమెన్ ఇన్ బ్లూ) మద్దతు తెలిపి, విశాఖ సత్తాను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అంతర్జాతీయ పోటీల నిర్వహణ ద్వారా రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలు మరింత ఇనుమడిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్వీట్ లో ఐసీసీ మహిళల వరల్డ్ కప్ లో విశాఖలో జరిగే మ్యాచ్ ల షెడ్యూల్ ను కూడా పంచుకున్నారు. ఈ వేదికపై మొత్తం 5 లీగ్ మ్యాచ్ లు జరగనుండగా... వాటిలో భారత్ ఆడే రెండు మ్యాచ్ లు ఉన్నాయి. అక్టోబరు 9న దక్షిణాఫ్రికా, అక్టోబరు 12న ఆస్ట్రేలియాతో టీమిండియా మహిళల జట్టు తలపడనుంది.

ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేదు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు.'మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రొటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు.

# 1 మార్చి 2027 నాటికి జనగణనతో పాటు కులగణన పూర్తి

యాప్ రూపకల్పన జరుగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి, బీసీ జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడం కోసం పార్టీ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిగా విజయవంత మవుతున్నాయని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు ఇప్పటికే జరగాల్సి ఉంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది చాలా ఆలస్యం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ మాట నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితి లేదు. వీధిలైట్లు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ పర్యవేక్షణ లేదు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు 15వ ఫైనాన్స్ ఆధారంగా నిధులు ఇస్తోంది. మన్రేగా నిధులు కూడా కేంద్రమే ఇస్తోందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచుల లేమి కారణంగా పాలన మరింతగా అటకెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదని గతంలో ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగేలా, దోషులకు శిక్ష పడేలా సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర న్యాయస్థానం ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరఫున పిటిషన్ వేశామని అందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న గైడ్‌లైన్లు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుందన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందన్నారు.కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో హాస్పిటల్ సిబ్బందిని వైద్యాధికారులు అప్రమత్తం చేయాలని, కరోనా ప్రొటోకాల్స్‌ను ప్రజలకు మళ్లీ గుర్తు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు.ప్రధాని మోడీ అన్ని నియోజకవర్గాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని ఆదేశించడంతో సోమవారం ఆయన గాంధీ ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వారినే అడిగి తెలుసుకోవడంతో పాటు అక్కడ సౌకర్యాలు, ఏర్పాట్ల గురించి సూపరింటెండెంట్ నుంచి సమాచారం తీసుకున్నారు.పేషెంట్ల సంఖ్య అధికంగా ఉండటంతో, అవసరమైన చికిత్సలు సదుపాయాలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేయాలని, ఆసుపత్రిలో ఆర్?ఎంఓ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని, కొత్త విభాగాలు కూడా ప్రారంభమైతాయని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద, ఆధార్ ఆధారంగా పేషెంట్లకు కార్డులు జారీ చేస్తున్నారు. ఆ కార్డు ద్వారా పేషెంట్లు గాంధీ ఆసుపత్రిలోనే కాకుండా ఇతర ఆసుపత్రుల్లోనూ చికిత్స పొందే అవకాశం కల్పిస్తామన్నారు. కోవిడ్ సమయంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు ఇక్కడ రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, అవి ఇప్పటికీ పనిచేస్తున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో గాంధీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు సానుకూలం

విభజిత ఆంధ్ర ప్రదేశ్ చివరి రాష్ట్రం అన్నారు.సచివాలయంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 000 టీఎంసీలు నీరు వృథాగా సముద్రంలోకి పోతుందన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఒక్కసారిగా 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం వున్న నది గోదావరి అని తెలిపారు . ఇది ఏ ఎగువ రాష్ట్రానికి వ్యతిరేకం కాదు, నష్టం చేకూర్చేది అంతకన్నా కాదని తెలిపారు. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని బనకచర్లకు తరలిస్తామన్నారు. పోలవరం వద్ద లభ్యం అయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే వాడుకుంటామని తెలిపారు. ఎక్కడ తాము నికర జలాలను వాడడం లేదన్నారు.బనకచర్ల నుంచి వినియోగించే గోదావరి వరద జలాలు దేశంలో రెండో అతి తక్కువ వర్షపాతం ఉన్న రాయలసీమ ప్రాంతానికి ఉపయోగించబడుతుందన్నారు. ఫ్లోరైడ్ బాధ్యత ప్రాంతం అయినా రాయలసీమకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందుతుందన్నారు. గోదావరి కృష్ణ బోర్డుల అనుమతి లేకుండా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్ట లేదా అని ప్రశ్నించారు. ఏపీ పునర్ విభజన చట్టానికి విరుద్ధంగా వారి ప్రాజెక్టులకు ఇప్పటికీ అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా నిర్మించడం నిజం కాదా అని అడిగారు. అనుమతులు లేని చాలా ప్రాజెక్టులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టడం లేదా అని అన్నారు. కాళేశ్వరం సీతారామ ప్రాజెక్టు, పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క బ్యారేజీ మొదలైన ప్రాజెక్టులను ఏ విధమైన అనుమతులు లేకుండా కడుతున్నారని ఆరోపించారు. పూర్తయిన సమ్మక్క బ్యారేజ్ కి, పురోగతిలో ఉన్నటువంటి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఈరోజుకు అనుమతి లేదన్నారు.తెలంగాణ ప్రాజెక్టులకు అప్పుడు ఇప్పుడు చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో తగిన మదింపు లేకుండా ఎగువన ప్రాజెక్టులు కడితే నష్టపోయేది ఏపీ రైతులన్నారు. దిగువ పరివాహక ప్రాంతాల ప్రత్యేక హక్కులు గురించి మాత్రమే చంద్రబాబు మాట్లాడారని అన్నారు. అంతే తప్ప తెలంగాణ ప్రాజెక్టులను ఆపాలనే ప్రయత్నం చంద్రబాబుది కాదన్నారు. గతంలో సీతమ్మ బ్యారేజీ పనులను అడ్డుకోలేదన్నారు. సీతారాం సాగర్ లిఫ్టును కూడా తాము వ్యతిరేకించ లేదన్నారు. గోదావరి నుంచి ఇతర రివర్ బేసిన్‌లకు నీటిని తరలించే హక్కు చట్టం ప్రకారం తమకు ఉందన్నారు. ఆ చట్టం ప్రకారమే తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని, ఏపీలోనూ తాము బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రదానం చేసింది. ప్రధాని ద్వీప దేశమైన సైప్రస్ లో పర్యటిస్తున్నారు.మూడు దేశాల పర్యటన కోసం ప్రధాని మోడీ సైప్రస్ కు ముందుగా వెళ్లారు. ఈ సందర్భంగా మోడీకి ఆ దేశం అత్యున్నత పురస్కారంతో గౌరవించింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఇది 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం అన్నారు. రెండు దేశాల సంస్కృతి, సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. ప్రధానమంత్రి స్థాయి వ్యక్తి రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్ కు వెళ్లడం ఇదే మొదటిసారి. రెండు దేశాలు మధ్య శాంతి భద్రతలు, సార్వభౌమాధికారంతో పాటు స్నేహబంధం పెంపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో సైప్రస్ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. తుర్కియే దేశానికి సైప్రస్ కు మధ్య సంబంధాలు సరిగా లేవు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే పాకిస్థాన్ కు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసింది.

# రైతులు వద్ద ఉన్న పొగాకు ను మార్క్
# ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



**యర్రగొండపాలెం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలో రైతుల వద్ద ఉన్న పొగాకు ను ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం తహశీల్దార్ మంజునాథ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని రైతులు ఈ సంవత్సరం వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేశారు. కంపెనీల వాళ్లు ముందు ప్రోత్సహించి రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత మేము కొనుగోలు చేయలేము అని చేతులెత్తేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతులు సాగు చేసే ముందు కొన్ని కంపెనీల వాళ్ళు ప్రతినిధుల ద్వారా బాండ్లు ఇచ్చారు. రైతులను పొగాకు సాగు చేయమని ప్రోత్సహించారు. కొన్నిచోట్ల రైతులకు అవసరమైన పట్టలు, పాకాలు ఇచ్చారన్నారు. ఇప్పుడు కంపెనీలు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇంకా చాలా గ్రామాల్లో బేల్లు ఇళ్లలో పెట్టుకొని అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కంపెనీల వాళ్ళ జాప్యం వల్ల పొగాకు బెల్లు కుళ్ళిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో పొగాకు బేల్లు తడిచే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులు ఈ పొగాకును గతంలో సాగు చేయలేదు. అందుకు ఆ పొగాకు బ్లాక్ బర్లీనా, వైట్ బర్లీనా అనే తేడా కూడా చాలామందికి రైతులకు తెలియదన్నారు. రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకును కంపెనీలు కొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పశ్చిమ ప్రాంతంలోని రైతాంగం గత ఖరీఫ్, రబీ సీజన్లో నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు సాగు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పొగాకు కు అధిక ధర పలుకుతుండటంతో ఈ సంవత్సరం విస్తారంగా సాగు చేశారు. కంపెనీల వారు రైతులు పండించిన పొగాకు ను సక్రమంగా కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల వద్దనే పొగాకు బేల్లు నిల్వ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయుటకు సిద్దమైందన్నారు. విధివిధానాలు రూపొందించింది ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేయాలని, తద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఆయన వెంట రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నాగమల్లేశ్వరావు కుటుంబమేనా డ్రైవర్ సుబ్రహ్మణ్యం,
# కోడికత్తి శీను కుటుంబాల గుర్తులేవా జగన్ : ప్రత్తిపాటి



జగన్ నిర్లక్ష్యం.. వైసీపీనేతల పెడధోరణే వృద్ధుడు సింగయ్య, చావుకి కారణం

జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి వేషం తన కుట్ర రాజకీయాల్లో భాగమే

**చిలకలూరిపేట జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** జగన్ చెప్పిన మాటలు నమ్మి.. వైనాట్ 175, మనమే గెలుస్తున్నాం... 9వ తేదీనే ప్రమాణ స్వీకారం అన్న ఆయన అతి ఆత్మవిశ్వాసం చూసి, జగన్ పై ఉన్న వెర్రి అభిమానంతో అప్పులుచేసి మరీ నాగమల్లేశ్వరావు గత ఎన్నికల వేళ వైసీపీ గెలుపుపై భారీస్థాయిలో పందేలు కాసేడు. ఫలితాలు వెలువడ్డాక వైసీపీ ఓటమిపై ప్రజల్లో వ్యక్తమైన హర్షాతిరేకాలను చూసి తట్టుకోలేక, అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రజల నాడిని పసిగట్టలేని జగన్ పిచ్చిఆలోచనలకు అన్యాయంగా నాగమల్లేశ్వరరావు బలైపోయాడు. గతేడాది జూన్ 9న నాగమల్లేశ్వరరావు చనిపోతే, జగన్ కు ఇప్పుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించాలనే ఆలోచన రావడం సిగ్గుచేటు. నాగమల్లేశ్వరరావు జగన్ చెప్పినంత అమాయకుడు కాడు. అతనిపై వైసీపీ ప్రభుత్వంలోనే రెండుకేసులు నమోదయ్యాయి. తర్వాత వివిధ నేరాల్లో పలుసెక్షన్ల కింద అతనిపై పోలీసులు కేసులు పెట్టడం జరిగింది. నాగమల్లేశ్వరరావు చనిపోయింది జూన్ 9న అయితే.. కూటమిప్రభుత్వం ఏర్పడింది జూన్ 12న. అలాంటప్పుడు అతని చావుకు, టీడీపీ... కూటమిప్రభుత్వం ఎలా కారణం అవుతాయో జగన్ చెప్పాలి? నాగమల్లేశ్వరరావు కుటుంబంపై జగన్ కు అంతటి ప్రేమాభిమానాలే ఉంటే అతని అప్పులు తీర్చి, పోయిన పరువుప్రతిష్ఠలు కాపాడి, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఆలోచన ఎందుకు చేయడు?

**వినుకొండ.. తెనాలి.. తాజాగా సత్తెనపల్లి ఘటన..**

ఎప్పుడో జరిగిన ఘటనల్ని కూడా ఇప్పుడు తన రాజకీయాలకు వాడుకుంటున్న జగన్ కు.. తన హయాంలో తన నియంత్రత్వ, రాక్షస పాలనకు బలైన వారి కుటుంబాలు గుర్తుకు రాకపోవడం విచారకరం. డ్రైవర్ సుబ్రహ్మణ్యం.. కోడికత్తి శీను.. డాక్టర్ సుధాకర్.. అబ్దుల్ సలాం కుటుంబాలు జగన్ కు ఎందుకు గుర్తులేవు? జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి చర్య ఆయన కుట్ర రాజకీయాల్లో భాగమనే చెప్పాలి. అందుకే ఎప్పుడు ఏది తనకు..తన రాజకీయానికి పనికొస్తుందో దాన్నే ఆయన తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేస్తాడు. దానిలో భాగమే వినుకొండలో రౌడీషీటర్, తెనాలిలో గంజాయి బ్యాచ్.. సత్తెనపల్లిలో నాగమల్లేశ్వరరావు కుటుంబాలకు పరామర్శ. మిర్చిరైతులకు పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డ్ లో, పొదిలి పొగాకు కొనుగోలు కేంద్రంలో చేసింది కూడా జగన్ మార్క్ రాజకీయమే కానీ, నిజంగా రైతులకు న్యాయం చేయాలని కాదు. సత్తెనపల్లి పర్యటనలో పోలీసుల ఆంక్షలు, సూచనల్ని పెడచెవిన పెట్టిన జగన్ నిర్లక్ష్యం.. వైసీపీనేతల విచ్చలవిడి ప్రవర్తనే వెంగళాయపాలెం వాసి సింగయ్య, మరోవ్యక్తి మరణానికి కారణం " అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# 32మందికి27,58,889 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి
## చెక్కులు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటపట్టణంలోని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల సంబంధించిన 32 మందికి 27,58,889 సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సిఫార్సుతో వీరందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నియోజకవర్గం అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, ఉంగరాల రాము, పాండ్రంగి రాంబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, నీలం శ్రీను, కంచుమర్తి రాఘవ, కురుకూరి వీర వెంకట చౌదరి, యిడుదల అర్జున్ రావు, కందుల జమ్మి, కందుల శివ గోవిందు, చిట్యాల బాబ్జి, పీలా మహేష్, తేలగ రెడ్డి భద్రరావు, చింతపల్లి భద్ర రావు, దొమ్మ శ్రీను, బాదంపూడి ప్రకాష్ రావు, కాకిలేటి రాయుడు, కంద సత్యానంద, పల్లపు సుబ్బారావు, కోట సూరిబాబు, కందుల భద్రరావు, కట్టు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికిశుభాకాంక్షలు వెల్లువ

శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ వల్లికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం జిల్లా యుటిఎఫ్ నాయకులు తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వల్లికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు రాయి సాయి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, గద్దె మారుతి తదితరులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధి హామీ పథకం నిధులు తక్షణమే విడుదల చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు "ఇరవాడ దేవుడు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను తక్షణమే విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడదేవుడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దేవుడు మాట్లాడుతూ గత రెండు నెలలుగా అల్లూరి జిల్లాలో ఉన్న 22 మండలాల్లో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పథకం డబ్బులు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. కొందరుకూలి పనులు చేస్తేనే పూట గడిచే వారు ఉన్నారని అలాంటి వారి పరిస్థితి అకమ్య గోచరంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉపాధి హామీ నిధులు విడుదల చేసి పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ పై టెక్నికల్ పాయింట్ల పైన శిక్షణ తరగతులు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోనీ ఉపాధి హామీ క్రింద టెక్నికల్ పాయింట్ల పైన క్యూ సి ఆబ్జెక్షన్స్ సామాజిక తనిఖీ యొక్క అభిషేకం మొబైల్ ఆఫ్ ధర చేసే విధానము ఫామ్ /ఫిష్ పాండ్లు కొత్తగా ప్రవేశపెట్టిన విధి విధానాలు పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వామన్ రావు ఏపీ డి కామారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే రాధిక బిక్నూర్ ఈసీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు అన్ని గ్రామాల నుండి హాజరంగ్ కావడం హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు వివిధ పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించడం జరిగింది. పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకుల మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పాల్గొన్నారు.

## నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా వెలగా వెంకటకృష్ణారావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం లో ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బెలగా వెంకటకృష్ణారావు ని నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైనందున ఆయనకు మండలంలో గల నాయకులు అభిమానులు అభినందనలు తెలియజేశారు

## ఘనంగా అంకం రెడ్డి జిమ్మీలు జన్మదిన వేడుకలు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో క్రీస్తు శేషులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమ్మిలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఇచ్చేసి జమ్మిలు కుటుంబ సభ్యులు మండలంలో గల వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన పేరట నాతవరం గ్రామ వార్డు సచివాలయం అందు మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మిలు ఆశయాల కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు జడ్పిటిసి కాపారపు అప్పలనరస నాతవరం గ్రామ సర్పంచ్ గొల్ల గాని రాణి ఉపసర్పంచ్ కరక అప్పలరాజు వైస్ ఎంపీపీ పైల సునీల్ వైఎస్ఆర్సిపి నాతవరం మండల అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు రెడ్డి వరహాల బాబు కరక నానాజీ చెక్క జోగిరాజు శెట్టి లక్ష్మణమూర్తి అంకంరెడ్డి రమణ అంకుల్ రెడ్డి పార్వతి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎంపీటీసీలు సర్పంచులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్యయోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎంఈఓ సత్యనారాయణ



**గొలుగొండ అనకాపల్లి జిల్లా జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వవిద్యాసంస్థల్లో యోగ తప్పనిసరిగా విద్యార్థులకు నేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఓ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో వివిధ ప్రభుత్వ విద్యాసంస్థలు అయినా గోల్కొండ అంబేద్కర్ గురుకుల కృష్ణా దేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులతో యోగా సాధన నిర్వహించారు. దీనిలో భాగంగా కృష్ణా దేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా గురు దీపక్ బలగా ఆధ్వర్యంలో యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ కళాశాల ప్రిన్సిపల్ శ్రీహరి మాట్లాడుతూ ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించే యోగ డేకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న నేపథ్యంలో యోగాకు ప్రాధాన్యత సంతరించుకుందని వారు అన్నారు దీనిలో భాగంగానే మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో యోగా ను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.%స్త్ర

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**మార్కాపురం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి కూడ "అమ్మకు వందనం" పథకం వర్తింపజేయడం చాలా సంతోషించాల్సిన విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. . పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం ఇది అనీ ఆయన అభిప్రాయపడ్డారు. . ప్రతి ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా వాళ్ళకి ఈ పథకం వర్తిస్తుందని ఇలాంటి మంచి పథకాన్ని రూపకల్పన చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి , రాష్ట్ర విద్యాశాఖ మంత్రినారా లోకేష్ కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి , పురందేశ్వరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ఖాతాల్లో 8,745 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందని శంకర్ వివరించారు. ఈ డబ్బును పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగించుకుంటారని వారి ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు.. ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాల వలన ఆంధ్రప్రదేశ్ లో రానున్న రోజుల్లో అక్షరాస్యత గణనీయంగా పెరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో చేసినటువంటి ఈ విద్యాపరమైన కార్యక్రమానికి మిగతా రాష్ట్రాలు కూడా మన రాష్ట్ర ప్రగతి వైపు చూసేలా చేస్తున్నాయని ఆయన తెలిపారు.

## చదువుకు పేదరికం అడ్డు రాకూడదని వినూత్న ఆలోచనతో చదువు నిమిత్తం ఇద్దరు విద్యార్థినిలకు చెరో 20,000 ఆర్థిక సహాయం





**కాకినాడ జిల్లా కాకినాడ జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ అంబిక అక్వేరియం రెస్టారెంట్ వారు వారి సామాజిక సేవ లో భాగంగా చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశంతో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ లో జాయిన్ అవుతున్న ఏలేశ్వరం మండలానికి చెందిన ఎం అఖిల అనే విద్యార్థినికి ఒక 20,000 రుపాయలను, ఇటీవలే తండ్రిని కోల్పోయి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ లో జాయిన్ అవుతున్న వేములపాలెం గ్రామానికి టి బాంధవి అనే విద్యార్థినికి ఒక 20,000 రుపాయలును కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులు మీదుగా ఇద్దరు విద్యార్థినిలకు అందచేయటం జరిగింది. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఇంత మంచి వినూత్న కార్యక్రమాన్ని శ్రీ యువసేన తో కలిసి చేస్తున్న అంబికా అక్వేరియం రెస్టారెంట్ అధినేతలు కోన సతీష్, ప్రశాంతి దంపతులను అభినందించిన అనంతరం అక్కడ వున్న ఫండ్ బాక్స్ లో జ్యోతుల నవీన్ పేద విద్యార్థుల చదువు నిమిత్తం ఒక 10,000 రుపాయలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్, నాగదేవరా కళ్యాణ్, కాకినాడ రాజేష్, రాకేష్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులకు భూమి పూజా



**జి.మాడుగుల, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని మారుమూల గ్రామం అయిన బొండాడపల్లి గ్రామానికి, రహదారి సౌకర్యం కోసం సుమారు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జ్ పనులను బుధవారం స్థానిక సర్పంచ్, ఎంపిటిసి లు భూమిపూజా చేశారు స్థానిక సర్పంచ్ సుబ్బా లక్ష్మి, ఎంపిటిసి సన్యాసి దొర, మాజీ సర్పంచ్ పండు దొర పలువురు వర్డ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు.ఇంత కాలంగా బోండా పల్లి గ్రామంలో ఈ బ్రిడ్జి లేకపోవడం వల్ల రహదారి సౌకర్యం లేకుండా పోయిందని, ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే రహదారి సౌకర్యం సైతం మెరుగుపడుతుందని ఎంపిటిసి సన్యాసి దొర అన్నారు. ఈ కార్యక్రమంలో వర్డ్ మెంబర్ జె.కోటేశ్వరరావు, ప్రదీప్ పడల్, మోదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 19-06-2025

## తాండూర్ మండలంలో సిపిఐ నూతన కమిటీ ఎన్నిక



**బెల్లంపల్లి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** ౮మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకొన్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి.బ్యాంకుల ద్వారా పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్యతరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తక్షణమే నిరుపేద రైతు లందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక జై నేని లక్ష్మి కార్యదర్శిగా పెరుగు శ్యాం కుమార్ సహాయ కార్యదర్శిగా బింగి సురేష్ కోశాధికారిగా ఎన్నిక చేయడం జరిగినది. కౌన్సిల్ సభ్యులుగా జంగాపల్లి చిన్నక్క.పూల వేణి సత్తమ్మ, బోర్లా కుంట దుర్గయ్య,సుంకరి శ్రీలత, సుంకరి భాగ్య,పూల వేణి శ్రీనివాస్, జంగంపల్లి రాజమణి,సోయం గంగక్క,జై నేని అంజలి,సుంకరి ప్రమీలతలను ఎన్నుకోవడం జరిగినది...

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** బాన్సువాడ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో అప్గ్రేడషన్ అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బుధవారం సందర్శించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్ , సబ్ కలెక్టర్కు పూలతో స్వాగతం పలికారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను వారు సందర్శించి పిల్లలతో పాటలు పాడించి, బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లోని వంటశాలను సందర్శించి ఫుడ్ మెనూ అడిగి తెలుసుకొని కొత్తగా వచ్చిన పిల్లలకు కలెక్టర్ , సబ్ కలెక్టర్ ల చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ మరియు ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని, మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, పూర్వ ప్రాథమిక విద్యలో మంచి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమల, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సీడీపీఓ, సూపవైజర్ , మండల అధికారులు తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో, గ్రామ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో

ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సూర్యాపేట్ కు చెందిన వాసా జానయ్య వీరమ్మ,భవిరిశెట్టి విశాలాక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసా రాజేంద్రప్రసాద్ గారి సహకారంతో పదివేల రూపాయల విలువైన నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వాసా రాజేంద్రప్రసాద్ వారి అమ్మానాన్నలు,అత్తమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆరు లక్షల రూపాయల విలువైన వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం 30 వేల నోటు పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో పంపిణీ చేస్తున్నారని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని వారికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ విభాగం తరఫున అభినందనలు తెలియజేశారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి పేద వారికి సహకరించాలని ఆకాంక్షించారు.

## నాలుగవ మహా సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**బెల్లంపల్లి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం బాసెటి గంగారాం విజ్ఞాన్ భవన్ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా ఈనెల 21, 22 తేదీలల్లో జరుగు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని గోడ ప్రతిలో ఆవిష్కరణ చేయడం జరిగింది.భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో 100 సంవత్సరాలుగా ప్రజల మౌలిక హక్కులకై కార్మికుల హక్కులకై భూమి లేని పేదలకు భూములు పంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు నిర్వహించి అనేకమంది కామ్రేడ్స్ ను కోల్పోయి,ధ అలుపెరుగని పోరాటాలు నిర్వహించినది.కేంద్ర ప్రభుత్వము నిరంకుశ పాలన పాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలను ప్రయోజనాలను విస్మరిస్తూ ఆపరేషన్ కగారుతో గిరిజనులను నక్సలైట్లను చంపుతున్నారు.నక్సలైట్లతో శాంతి చర్చలు జరిపి శాంతిని చేకూర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,పిలుపునిస్తూ ఈనెల 21, 22 తేదీలలో మంచిరాల్లో జరుగు సిపిఐ మంచిర్యాల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి బొల్లం పూర్ణిమ పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, అంబేద్కర్ పట్టణ నాయకులు గుండా ప్రశాంత్,అంబాల ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు...

## రైతులకు అధిక వడ్డీల రుణాల నుండి తప్పించి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** రైతులను అధిక వడ్డీ రుణాలు భారీ నుండి తప్పించి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు భారి నుండి తప్పించి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టి .నాగరాణి ఆదేశించారు. బుధవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు రుణాల మార్పిడి, మంజూరు పై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఆర్బిఐ సూచనలు మరియు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రైతులకు రుణాలు మంజూరులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని నాగరాణి అన్నారు. అవగాహన లోపంతో రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నారని దీని వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొనీ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆమె అన్నారు. రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందడానికి వ్యవసాయ అధికారులు సహకరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు నష్టపోయినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి సహకరించాలని సూచించారు. రైతులు ఆత్మహత్యలకు దూరంగా ఉండి బాధ్యతతో బ్యాంకు రుణాలు చెల్లించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం గతేడాది 3000 కోట్ల రూపాయలు పంట రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోగా 2600 కోట్లు మంజూరు చేశామని అన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో ఎదురయ్యే సమస్యలపై తమ దృష్టికి తీసుకురావాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలిపారు. రైతులకు వంట రుణాలతో పాటు తక్కువ వడ్డీ రేటు కు బంగారం పై రుణాలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు ఏ విధమైన రుణాలు పొందడానికి అవకాశం ఉందో తెలుసుకోవడానికి ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్స్ ఏర్పాటు చేసేలా బ్యాంకు అధికారులు మరియు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుకు కావలసిన సహకారాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని అన్నారు. రైతులకు వంటల బీమా పై అధికారుల అవగాహన కల్పించాలని, రుణాల మంజూరులో అధికారులు రైతులకు సహకరించాలని రైతు సంఘం అధ్యక్షుడు శ్రీహరి %ఖుశీ% అన్నారు. అనంతరం రుణాల మంజూరు లో ఎదురయ్యే సమస్యలపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, ఏడిఏ అపర్ణ, ఏవో లు, ఏ ఈ ఓ లు. బ్యాంక్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ గుడి దగ్గర ఉన్న స్మశాన వాటికలో సరైన సౌకర్యాలు కల్పించాలి

స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,

జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం ఏంసిపిఐ(యూ)పార్టీ కార్యాలయంలోబెల్లంపల్లి స్మశాన వాటిక లో సరైన సౌకర్యాలకోసం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటికలో సరైన వసతులు లేక ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారినా,పాలకులు మారిన బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటిక మాత్రం ఎలాంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదని బెల్లంపల్లి నియోజకవర్గంలో నలుగురు ఎమ్మెల్యేలు మారి,ఐదవ ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి గెలిచిన కూడా బెల్లంపల్లిలో పోచమ్మగుడి దగ్గర ఉన్న స్మశాన వాటికలో ఎలాంటి సౌకర్యాలు ఏర్పరచకపోవడం అనేది చాలా విడ్డూరంగా ఉందని కోటి రూపాయలతో కాంపౌండ్ నిర్మించినప్పటికీ స్మశాన వాటికకు గేటు లేకపోవడం అనేది కూడా చాలా బాధాకరం అని,ఇక్కడ ఒక వాచ్ మెన్ కూడా నియమించకపోవడం అనేది చాలా వింతగా విచిత్రంగా ఉందని బోరు వేసినప్పటికీ బోరును మరమ్మతులు చేయించకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఎవరైనా చనిపోయి స్మశాన వాటికకు వస్తే,స్నానం చేద్దామని పక్కనే ఉన్న చెరువులోకి వెళ్లి స్నానం చేస్తే వివిధ చర్మ వ్యాధులు,రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి పోచమ్మ గడ్డ దగ్గరలో ఉన్న స్మశాన వాటికలో సరైన వసతులు ఏర్పాటు చేసి బెల్లంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని ఎంసిపిఐ(యూ)పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు...

## స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోడానికి బిఆర్ఎస్ సిద్ధం

కాంగ్రెస్ కు చరమగీతం పాడేందుకు

స్థానిక సంస్థలే వేదిక కానున్నాయి

ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం

అరెస్టులు చేయడం మానుకోవాలి

రైతులకు రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమే



**సూర్యాపేట, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ కి చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదిక కానున్నాయని బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కావాలని మొదటి నుంచి బిఆర్ ఎస్ కోరుతుందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అనేక ఎన్నికల్లో బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని రాజ్యాంగపరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామనే తప్పుడు మాటలు మానుకోవాలి అన్నారు. గతంలో జరిగిన కులగణనలో కూడా బీసీల జనాభాను తగ్గించి 56% గా చూపించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం విషయానికి వస్తే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ల వివరణలను తీసుకున్న గోష్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీనట్స్ ఇవ్వాలని అడగగా నేటి వరకు ఇవ్వకుండా దాట వేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మంత్రివర్గ ఆమోదంతో ప్రణాళిక బద్ధంగా ఇంజనీర్ల సూచన మేరకు కట్టడం జరిగిందని కెసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై కోపంతో కూలిన పిల్లర్ ను వంకగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మూలకు పెట్టిందన్నారు. కేటీఆర్ ఈ కార్ రేస్ నిర్వహణ మంత్రివర్గ ఆమోదంతో జరిగిందని చెల్లింపులు కూడా సక్రమంగా జరిగాయని స్పష్టత ఇచ్చాడన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై 16 మాసాల్లో 15 కేసులు పెట్టి ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ప్రశ్నించవద్దని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కలసి బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. రైతంగానికి యాసంగి రైతు భరోసాను ఇవ్వకుండానే వానాకాలం రైతు భరోసాను ఎన్నికల స్టంట్ లో భాగంగా ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా గ్రామాల్లో కెసిఆర్ చేసిన ప్రతి కార్యక్రమాన్ని కనుమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కనీసం కాలువలు తీసేందుకు బ్లీచింగ్ వేసేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ బిక్ష కాదని బీసీల హక్కు అని రాజ్యాంగంలో బీసీల రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేయాలన్నారు. కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న మీరు కెసిఆర్ పై కేసు పెట్టే అంత పెద్ద వాళ్ళ అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మంత్రులపై చేస్తున్న ఆరోపణలను, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమేనని రైతులకు కేసిఆర్ ఇచ్చిన ఐదు లక్షల రైతు బీమాకు ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు

తీగలేరుతోనే సస్యశ్యామలం

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు




**పుల్లలచెరువు జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు అందుతుందని, ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంలో చాలా దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేస్తున్నారన్నారు. కనీసం పశు వులకు కూడా సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. పది పదిహేను సంవత్సరాల నుండి పెంచినటువంటి బత్తాయి నెమ్మ తదితర ఉద్యాన పంటలు ఎప్పుడు మాడిపోతాయో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. వందలాదిమంది ఈ ప్రాంత ప్రజలు వలసలు నిత్య కృత్యంగా మారాయి. ఈ ప్రాంతంలో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పూల సుబ్బయ్య గారి నేతృత్వాన కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి నీరు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కరువు బారిన పడిన ప్రజలను ఆదుకునే మార్గం వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటేనని ఆనాడు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది నేనే, ఈ ప్రాజెక్టును కూడా నేనే పూర్తి చేస్తానని చెప్పారు. ఎప్పటికీ పూర్తి చేస్తారో సమాధానం లేదు. ఈ ప్రాంతం కరువు సీమగా మారిపోయింది అన్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. ఎర్రనపాలెం మండలం వీరాయిపాలెం దగ్గర నిలిచిపోయిన తీగలేరు కాలువను ప్రారంభించి పొలలచెరువు మండలం వరకు పొడిగించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు జనసేన గండంగా మారిందని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్లు పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరీక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, ప్రజానాట్యమండి గాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి చింతలచెరువు రాములు జి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సంపతి చిన్న ఓబయ్య, దూదేకుల మస్తాన్ , సంపత్ పెద్ద ఓబయ్య బసవయ్య , నారాయణ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలుచేసి సంవత్సరం కావస్తున్నా పనులు మొదలు పెట్టకపోవడంపై అధికారులపై మండిపడ్డ శాసనసభ్యులు గొల్లపల్లి



**యానం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ బుధవారం ప్రజాపనుల శాఖలో జరిగిన సమావేశంలో అధికారులు తీరును ప్రశ్నిస్తూ వారిపై మండిపడ్డారు.. యానంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అధికారులు ప్రజల్ని ఏవిధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే గొల్లపల్లి.ఫిబ్రవరి నెలలో ఆదిద్రావిడ సంక్షేమశాఖ ద్వారా వచ్చిన నిధులు మరియు ఎమ్మెల్యే నిధుల నుండి అంతేకాకుండా ఇతర ఎమ్మెల్యే ఎంపీ నిధులు తీసుకొచ్చి పలుగ్రామాలలో రోడ్లు- డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు తాను కృషి చేస్తుంటే అధికారులు మాత్రం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు చెప్పు చేతల్లో కీలుబొమ్మలుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని ఇలాంటి వ్యవహారాలు ప్రజలు చూస్తూ ఊరుకోరని అధికార్లు కేవలం ప్రజలుకట్టే పన్నులతో జీతాలు తీసుకుంటూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా వ్యవహరించడం సరైనది కాదని అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి..గతంలో మాజీ ఎమ్మెల్యే మల్లాడి ఒకప్రకటనలో తెలిపిన విధంగా సి.ఎస్.ఆర్ నిధులకు సంబంధించి తానుమంత్రి గా ఉన్నప్పుడు సి.ఎస్.ఆర్ నిధులు కోసం కృషి చేశారని చెప్పి వాటికి సంబంధించి పనులకు మరియు భూమి పూజలకు తను పాల్గొంటానని ఇతర పనులలో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన విషయం అధికారులు మరిచిపోయారా,, మల్లాడి అనుచరులు కూడా మరిచిపోయి చాలా కాలం అయినట్టుందని, యానం శాసనసభ్యులు అయినటువంటి నేను పుదుచ్చేరి రాజ్యసభ-ఎం.పీ నిధుల నుండి సుమారు 55 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకొస్తే దానికి సంబంధించిన భూమి పూజకు మల్లాడి వచ్చేవరకు ఆపాలని పరిపాలన అధికారి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో హాస్యాస్పదమని, నేను తెచ్చిన నిధులకి సంబంధంలేని వ్యక్తి వచ్చి పాల్గొంటాను అంటే సహించేది లేదని అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి...తెలుగువారి పట్ల చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి కి మరియు పరిపాలన అధికారి తొమ్మిది వందల కిలోమీటర్లు దూరంలో ఉన్న యానాం ప్రజలపై ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నారని,ప్రజలు అంతా గ్రహిస్తున్నారనీ ప్రజలకోసం నేను నిధులు సమకూరిస్తే అభివృద్ధి పనులు చేయకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని,అసలు పనులు చేయకుండా ఎవరైనా ఆదేశాలు ఇస్తున్నారా అలాంటి పరిణామాలు ఏమైనా ఉంటే చెప్పండని అధికారులను ప్రశ్నించిన గొల్లపల్లి..మిగిలిన 29 నియోజక వర్గాలలో లేనివిధంగా యానాం ప్రజలను అంధకారంలో పెట్టి పాలన చేస్తున్నారని,యానాం ప్రజలపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యానాంలో ప్రొటోకాల్ కోసం ఇదే పరిపాలన అధికారి తన కార్యాలయం నుండి గత మూడున్నర ఏళ్ళ క్రితం పుదుచ్చేరి ప్రభుత్వాన్ని వివరణ కోరడం జరిగిందని దానికి సంబంధించి ఇంతవరకు తిరిగి సమాధానం కూడా ఎందుకు రాలేదని ప్రాంతీయ పరిపాల అధికారిని ప్రశ్నించిన గొల్లపల్లి... ప్రభుత్వ పరంగా తనకు ప్రొటోకాల్ ఉంటే దానికి గౌరవిస్తానని ఎన్నో సార్లు చెప్పడం జరిగిందని,ఈ రోజు ఫోన్ ద్వారా సంధించిన అధికార్లు ను పరిపాలన అధికారి అడిగి తెలుసుకోగా సంబంధించిన ఫైల్ ఎక్కడ ఉందో చూసి వారంలో రోజుల్లో వివరణ ఇస్తాను అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని,మూడున్నర ఏళ్ళు క్రితం పంపిన ఫైల్ ఇంతవరకు ఎక్కడుందో తెలియని పరిస్థితి ప్రాంతీయ పరిపాలన అదికారిలో కనపడుతుందని ఎమ్మెల్యే గొల్లపల్లి తెలిపారు.. పరిపాలన అధికారిగా మీరు అర్హులు కాదని రాజీనామా చేసి ఇంటికి పోవాలని మీరు చేసే పనులకు ప్రజలు ఇబ్బందులు ఎందుకు పడాలని ప్రాంతీయ పరిపాల అధికారిని ప్రశ్నించిన గొల్లపల్లి.. జనవరిలో జరిగిన ప్రజా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అనేక అభివృద్ధి పనులు కి శ్రీకారం చుట్టినా కానీ ఇంతవరకు పనులు పూర్తికాని వైనం అంటే యానాం ప్రజలు మీద ప్రభుత్వం ఈ విధంగా కక్ష సాధింపు చేస్తుందో అర్థం అవుతుందని,, అనేక రివ్యూ మీటింగ్ లు జరిగినా కానీ ఏమి ఉపయోగమని ఇదే పరిపాలన అధికారి కార్యాలయంలో అనేక రివ్యూ మీటింగ్ లు జరిగినా కానీ పనులు మాత్రం శూన్యమని ఒక శాసన సభ్యులు కన్నా మాజీ ఎమ్మెల్యే మల్లాడి ఎక్కడ మీటింగ్లు పెట్టారని ఆయన ఎందుకు పనులు చేయలేదని, మాజీమంత్రి పనులు చేయద్దని ఏమైనా ఆదేశాలు ఇస్తున్నారా అని అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే గొల్లపల్లి.. నేను ఇంతవరకు పరిపాలన విభాగంలో జోక్యం చేసుకోలేదని ఏఒక్క ప్రభుత్వ అధికారులను ఇబ్బంది పెట్టింది లేదని, ప్రజలకి మంచిజరిగితే చాలని ఎదురు చూడడం జరిగిందని కాని ఈరోజు చూస్తున్న పరిస్థితులని బట్టిచూస్తే పనులు జరగకుండా ఎవరు అడ్డుపెడుతున్నారో అనేది పూర్తిగా అర్థం అయిందని,పరిపాలన అధికారి మాత్రం మాజీ ఎమ్మెల్యే మల్లాడిని తనకారులో ముందు సీట్లో కూర్చోపెట్టుకుని పనులు చేస్తున్నట్లు బిల్డప్ గా ఉందని ఎక్కడి పనులు అక్కడే మొదలు పెట్టకుండా వ్యవహరించడం,5 సంవత్సరాలలో ప్రజకు అభివృద్ధి జరిగితే ఎక్కడ తనకు పేరు వస్తుందనే కక్షతో ఈ విధంగా వివక్ష చూపిస్తున్నారని తెలుస్తుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అధికారులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, ప్రజా పనుల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి వైపు అడుగులు



- నగరంలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 50వ డివిజన్ భాస్కరనగర్లో రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన

**రాజమహేంద్రవరం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్ భాస్కర నగర్ రెడ్డి ప్లాజా వద్ద రూ. 15 లక్షలతో చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం పనులను టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, చింతపల్లి నాని, కాంట్రాక్టర్ రవి తదితరులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భాస్కర్ నగర్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైనర్ డ్రైనేజీలను మేజర్ డ్రైనేజీలుగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు వేసి చాలా ఏళ్ళ అయ్యిందని, వాటిని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకర రాజమహేంద్రవరం కోసం నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తున్నామన్నారు. నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్దే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పదకొండు నెలల్లో తాము మార్పు చేసి చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా గ్రీన్ రాజమండ్రి - ఆరోగ్య రాజమండ్రిని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను మోసగిస్తున్న వృద్ధాశ్రమం నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలి

ఆశ్రయం పేరుతో వృద్ధులను మోసగిస్తున్న అమ్మానాన్న వృద్ధాశ్రమం

రాజమహేంద్రవరంబీ అఖండ భూమిబీ

వృద్ధాశ్రమం నిర్వాహకులు

రూ. 2.50 లక్షలు తీసుకొని చెల్లించని వైనం పై బొమ్మూరు లో కేసు నమోదు

వృద్ధాశ్రమం నిర్వహణపై చట్టపరమైన విచారణ జరిపించాలి

మీడియా సమావేశంలో బాధితుడు గద్దె వెంకట కృష్ణ రావు



**రాజమహేంద్రవరం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** వృద్ధులకు, అనాధలకు ఉచితంగా భోజన, వసతి ఆశ్రయం కల్పిస్తామని చెప్పి అమాయక వృద్ధుల వద్ద నుంచి అందిన కాడికి డబ్బు, బంగారు ఆభరణాలు గుంజుతూ మోసం చేస్తున్న అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధితుడు గద్దె వెంకట కృష్ణ రావు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తాను పశ్చిమగోదావరి జిల్లా, చిట్యాల గ్రామానికి చెందిన రైతునని, కుటుంబ కలహాల వల్ల ఇల్లు అమ్మి వచ్చిన కొద్ది మొత్తంతో రాజమండ్రి వచ్చానని తెలిపారు. రూరల్ మండలం సాటిలైట్ సిటీ వద్ద ఉన్న అమ్మానాన్న వృద్ధాశ్రమలో చేరానని, తనకు వచ్చే నెల పెన్షన్ మొత్తం వృద్ధాశ్రమం నిర్వాహకులకు ఇచ్చేవాడినన్నారు. మూడు నెలల పాటు వృద్ధాశ్రమలో అన్ని పనులు తానే చేసానన్నారు. అయితే వృద్ధాశ్రమం నిర్వాహకులు పడగల ప్రసాద్ యాదవ్, అతని కుమారుడు చైతన్య, అనుచరుడు బొల్లిన కృష్ణలు ఏకమై మిగతా వృద్ధులు, మహిళల వద్ద నగదు, బంగారు ఆభరణాలు భద్రపరుస్తామని తీసుకునే వారన్నారు. వృద్ధాశ్రమలో ఎలాంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని, ఏ రోజు సంపూర్ణమైన భోజనం పెట్టలేదని గుళ్ళు ,గోపురాలు వద్ద తినమని పంపించే వారన్నారు. దాతలు ఎవరైనా విలువైన వస్తువులు, బట్టలు, భోజనాలు పంపిస్తే వాటిని ఆశ్రమంలో ఉన్న వారికి పెట్టకుండా బయటకు తరలించే వారిని అన్నారు. కొత్త బట్టలు వస్తే బయట మార్కెట్లో అమ్ముకునే వారన్నారు. ఇలాంటి పనులు చేయవద్దని తనకు, నిర్వాహకులకు మధ్య వాదోపవాదాలు వచ్చాయన్నారు. అప్పటికే తన వద్దనున్న రూ 2.5 లక్షల రూపాయల్లో ఒక లక్ష రూపాయలు నిర్వాహకుడు పడగల ప్రసాద్ కుమారుడు చైతన్యకు, మరో 80 వేల రూపాయలు ప్రసాద్ అనుచరుడు బొల్లిన కృష్ణ లు తీసుకున్నారని చెప్పారు. వృద్ధాశ్రమ నిర్వహణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, లైసెన్సులు సక్రమంగా లేవని తెలిసిందన్నారు. తనకు డబ్బులు ఇవ్వలని అడుగుతుండగా డబ్బులు ఇచ్చేది లేదనీ, నీ ఇష్టం వచ్చింది చేసుకో అని, దుర్భాషలాడి కొట్టి వృద్ధాశ్రమం నుంచి గెంటివేసారని కృష్ణారావు వాపోయారు. తాను తెచ్చుకున్న కొన్ని విలువైన సామాన్లు అక్కడే వదిలేసానని చెప్పారు. వృద్ధాశ్రమంలోని చాలామంది వృద్ధ మహిళలను రకరకాలుగా మోసాలకు గురిచేసారని తెలిపారు. చాలామంది వృద్ధులు, మహిళలు నిసహాయ స్థితిలో ఉండి నిర్వాహకుల మోసాలని అడ్డుకోలేకపోతున్నారని అన్నారు. తనకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టరేట్ లోను, జిల్లా ఎస్పీ కార్యాలయంలో కూడా ఫిర్యాదులు చేశానని తెలిపారు. తనను మోసగించిన నిర్వహాకులపై బొమ్మూరు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టానని, అయితే పోలీసులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. తాను ఇచ్చిన డబ్బులు తనకు ఇప్పించాలని, వృద్ధుడనని చూడకుండా మోసం చేసిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , వృద్ధాశ్రమం నిర్వహణపై చట్టపరమైన విచారణ జరిపించాలని, తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. . బదిలీల పేరుతో ఉద్యోగులను వేధిస్తున్న పశుసంవర్ధశాఖ డిడి ప్రభుత్వ జీవోలను పట్టించుకోకుండా తూర్పుగోదావరి జిల్లాలోని పశుసంవర్ధ శాఖలోని ఉద్యోగులను, సిబ్బందిని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దామోదర నాయుడు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగుల సంఘల జె ఏసీ కమిటీ కన్వీనర్ , రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతా శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్బులో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో పశుసంవర్ధక శాఖలో జీవో నెంబర్ 23 ప్రకారం బదిలీలు చేపట్టాలని అయితే ఆ జీవోను పక్కనపెట్టి డిడి దామోదర నాయుడు తన ఇష్టానుసారం బదిలీలు చేస్తున్నారని వాపోయారు. తద్వారా ముడేళ్లు పూర్తి కాని ఉద్యోగులు, సిబ్బంది, మహిళ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇదే శాఖలో సర్జన్ గా పనిచేసిన డాక్టర్ కు తోటి ఉద్యోగుల సమస్యలు తెలియకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా కౌన్సిలింగ్ విధానంలో బదిలీలు జరగడం లేదని, ఆప్షన్ విధానం అమలు కావడం లేదని, ప్రజాప్రతినిధుల సిఫార్సు లెటర్లు తెచ్చుకోవాలని డిడి రకరకాలుగా కొర్రీలు వేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల పట్ల డిడి వ్యవహరిస్తున్న అనుచిత వైఖరిని రాష్ట్ర మంత్రి అచ్చయ్య నాయుడుకి, రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళామని ఆయన చెప్పారు. బదిలీల్లో జరిగే అన్యాయాలపై ప్రశ్నించిన ఉద్యోగులపై వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పశుసంవర్ధక శాఖ డిడి గా ఐఏఎస్ అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. తోటి ఉద్యోగులు పట్ల డిడి వైఖరి మారకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలకు పిలుపులిచ్చి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు డివివిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించిన మండల అధ్యక్షులు కుమారస్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సబికుమార్ అధ్యక్షతన జిల్లేడుపూడి గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అయిందని ఆయన అన్నారు మనదేశంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభా



**జి.మాడుగుల జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో బుధవారం గ్రామ సభా నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలపై ఈ సభ నిర్వహించినట్లు ఏపీ ట్రాకర్ డైరెక్టర్ కూడా క్రిష్ణ రావు తెలిపారు. ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్ బాబు ,ఎంపిటిసి ఏం. విజయ కుమారి,పీసా కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు మత్స్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ పే కొట్టు ముందుపట్టు

రాత్రి పగలు అన్న తేడా లేకుండా రెండు ఆటోల ద్వారా ముందు సరఫరా...

ఫోన్ కొట్టు మందు పట్టు ....?

ఎవడు ఎన్ని రాస్తున్నా మాకేంటి.. తగ్గేదేలే ??

మాకేమైనా భయమా మమ్మల్ని అడిగే ది ఎవరు ఆపేదెవరు ....??

ఎవరికి ఇవ్వాల్సినవి వాళ్లకి ఇస్తున్నాంఅన్న రీతిలో సిండికేట్ మద్యం వ్యాపారం జోరుగా సాగు తుంది ...

మండలంలో మంచి నీళ్లు సరఫరా చేసినంత ఈజీగా ముందు ఆటోలు మరియు మోటార్ వెహికల్స్ ద్వారా సరఫరా చేస్తున్న వైనం..

చూచి చున్నట్టు ఎవహరిస్తున్న సంబంధిత అధికారులు...??

పల్లెల్లో మంచినీరుదొరుకుతుందో దొరక

దోకానిలి ముందు మటుకు ఈజీగా దొరుకుతుంది

**పుల్లలచెరువు జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. పచ్చని పల్లెలు మద్యం మత్తులో ఊగుతున్నాయి. పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. వైన్స్ లో దొరకని బీర్లు బెల్టు షాపుల్లో అందుబాటులో ఉంటున్నాయి. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు దాడులు చేయకపోవడంతో..ప్రజలు పెదవి విరుస్తున్నారు. వారి ఆదాయం కోసం గ్రామాల్లో బెల్ట్ షాపులను విచ్చలవిడిగా పెంచేసి మద్యం అమ్మకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పుల్లల చెరువు మండలలో 4 వైన్స్ షాప్ లు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతంలో కొనుగోలు దారులు అవసరాలను ఆసరాగా చేసుకొని బెల్ట్ షాపుల నిర్వహణకు తెరలేపారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పుల్లల చెరువు మండలంలో 19 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామానికి 10 నుంచి 20 చొప్పున బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో లైసెన్స్ దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా అమ్మకాలు జరగాల్సి ఉండగా..వాటి ద్వారా కానీ పుల్లల చెరువు లో మద్యం వ్యాపారులు రెండు ఆటోల ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాప్ నిర్వహకులు గ్రామాల్లోని బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసుకుంటున్నా రు. దీంతో గ్రామాల్లో రోజులో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో తాగే వారి సంఖ్య పెరిగిపోయింది...బెల్టు షాపులు ఇళ్ల మధ్యలోనే ఉండడంతో మహిళలకు బయట తిరిగేందుకు ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు .రాత్రి పగలు తేడా లేకుండా బెల్డు షాప్ లు నడపడంతో..చుట్టుపక్కల ఉన్నవారికి ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# నందం వారి ఓణి వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** రావులపాలెం సిఆర్సీలో బుధవారం జరిగిన సిఆర్సీ మాజీ చైర్మన్ నందం వీరవెంకట సత్యనారాయణ,నాగ తులసి దంపతుల(మనవరాలు) కుమారుడు నందం రాజా రమేష్,ఉమ దంపతుల ముద్దుల కుమార్తె ధర్షిణి ఓణి వేడుకలో (ఆఫ్ శారీ ఫంక్షన్)పాల్గొని చిన్నారి ధర్షిణి ని ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో కాపు ఉద్యమనేత,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుమార్తె,జనసేన పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి,విక్టరీ వెంకటరెడ్డి,మునిరెడ్డి,సలాది రామకష్ణ,శిరిగినీడి ఆదినారాయణ,డాక్టర్ చల్లా సోదరులు చల్లా నానాజీ,చల్లా భూషణం,నెంబర్ వన్ శ్రీను,చంటిబాబు,ఆకుల భీమేశ్వర్రావు,ఆకుల వెంకటేశ్వర్రావు,డిపిరావు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి ఆధ్వర్యంలో ఆలమూరులో మురుగునీటి డ్రైన్ కు మోక్షం.





**ఆలమూరు, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులో సుదీర్ఘ కాలంగా మూసుకుపోయి రైతులకు ఇబ్బందికరంగా ఉన్న మురుగు నీటి డ్రైన్ కు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆలమూరు, జొన్నాడ గ్రామాలకు చెందిన పంట భూముల్లో వర్షాలకు ముంపునకు గురై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలమూరు మండలం చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి దృష్టికి రైతులు తీసుకొచ్చారు. దీంతో ఆయన ఎంపీడీవో ఏ రాజుతో చర్చించి ఈ డ్రైన్ పరిస్థితిని వివరించారు. ప్రజలకు రైతులకు ఇబ్బంది కలిగే విషయంపై తక్షణం స్పందించి తవ్వకాలు ప్రారంభించాలని ఎంపీడీవో రాజు చెప్పడంతో బుధవారం డ్రైన్ తవ్వకాలు ప్రారంభించారు. సుదీర్ఘ కాలంగా ఈ డ్రైన్ తవ్వకాలు చేపట్టకపోవడంతో డ్రైన్ పూర్తిగా మూసుకుపోయి మురుగునీరు దిగుకు వెళ్లడం లేదని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని డ్రైన్ తవ్వకాలు ప్రారంభించినట్లు శ్రీనివాస్ చౌదరి చెప్పారు. పంట భూములకు సాగునీరు ఎంత ముఖ్యమో వర్షాకాలంలో పంట భూముల్లోని అదనపు నీరు దిగువకు పోవడం కూడా అంతే ముఖ్యమని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చింతలూరు సాగునీటి సంఘం పరిధిలోని అనేక డ్రైన్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆలమూరు మండల కూటమి నాయకులు సహకారంతో తవ్వకాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

# అక్రమ ఆక్వా సాగును నిలిపిదల చేయాలని గ్రామస్తులు ఆందోళన



**కాట్రేనికోన జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** చేపల చెరువులు పేరుతో అనుమతులు పొంది రొయ్యల సాగుకు పూనుకుని గ్రామాన్ని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాట్రేనికోన మండలం గొరగనమూడి గ్రామానికి చెందిన దళిత పేట వాసులు చెరువులు వద్ద ఆందోళనకు పూనుకున్నారు. తమ గ్రామంలో నివాశగృహలకు సమీపంలో చెరువులు తవ్వడం వలన గ్రామమంతా కలుషితమై జన జీవనానికి ఇబ్బందిగా మారిందని, పిల్లలు, గర్భిణీలు సైతం కలుషిత నీటితో రోగాలు భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ... తక్షణం అదికారులు స్పందించి అక్రమ ఆక్వాసాగును నిలుపుదల చేయాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

# నేరస్థులతో స్నేహం చేయొద్దు

భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దు.

రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై అశోక్ వెల్లడి.



**ఆలమూరు,జూన్ 18(అఖండ భూమి న్యూస్):** రౌడీ షీటర్లతో, నేరస్థులతో, చెడు వ్యసనపరులతో స్నేహం చేసి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ హెచ్చరించారు. మండలంలోని సంధిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తోట భవానీ అధ్యక్షతన బుధవారం రాత్రి డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ వివాదాల జోలికి వెళ్లకుండా సన్మార్గంలో పయనించే దిశగా కృషి చేయాలన్నారు. అసాంఘిక శక్తులతో తిరిగి పోలీసు కేసుల్లో ఇరుక్కోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పలు గ్రామాల్లోని యువత రౌడీ షీటర్ల ను ఆదర్శంగా తీసుకోవడం దురదృష్టకరమన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలతో ప్రేమ పూర్వకంగా ఉంటూనే అనునిత్యం కదలికలు గ్రహిస్తూ భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. యువత ఒకసారి పోలీసు కేసు ఎదుర్కొంటే జీవితం పూర్తిగా నాశనం అవుతుందన్న విషయం అందరూ గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, కొకైన్ తదితర డ్రగ్స్ ఆనవాళ్ళు కనిపిస్తే సత్వరమే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగురుకతతో వ్యవహరించాలన్నారు. అలాగే గ్రామాల ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ తోలేటి సంతోషి అంజిబాబు,దొడ్డా సుబ్బారావు, నల్లా వెంకన్న, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట తప్పకుండాసూపర్ సిక్స్ హామీ అమలు పరచడమే ప్రభుత్వ ధ్యేయం





**సున్నిపెంట జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట,ఏపి ముఖ్యమంత్రి, చంద్రబాబు, ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరుపై ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకలు ప్రజలకు అందేవిధంగా చూసుకోవాలని, తెలుగుదేశం, పార్టి శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జ్ యుగందర్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు వివరించారు శ్రీశైలం ఎమ్మెల్యే, బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆదేశాలతో శ్రీశైలం మండలం, సుండిపెంటలోని రెడ్డి కళ్యాణమండపంలో టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి నాగెళ్ల సురేష్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నియోజకవర్గం ఇన్చార్జి యుగందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఎన్నికల వాగ్దానంలో ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసి తీరుతాడని తెలుగుదేశం పార్టి శ్రీశైలం మండల పరిశీలకులు రాము యాదవ్ ,,అన్నారు స్ధానికులతో పార్టి కార్యకర్తలతో ముఖాముఖీగా,,యుగంధర్ రెడ్డి ముచ్చటించారు స్ధానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు శ్రీశైలం మండలంలోని శ్రీశైలం సున్నిపెంట,, లింగాలగట్టు,,ప్రజల సమస్యలను యుగందర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా పారిశుధ్యం రోడ్లు మంచినీటి సరఫరా గ్రామంలోని మౌలిక సమస్యలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరలో పరిస్కరిస్తామని నియోజకవర్గం ఇన్చార్జి యుగందర్ రెడ్డి స్దానికులకు హామి ఇచ్చారు సమావేశంలో తెలుగుదేశం పార్టీ లింగాలగట్టు సున్నిపెంట శ్రీశైలానికి చెందిన నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు బారి ఎత్తున పాల్గొన్నారు స్దానిక సమస్యలపై నాయకుడి యుగంధర్ రెడ్డి హామీలతో స్దానికులు కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు,,,

# చెంచుల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం



**యర్రగొండపాలెం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ కసరత్తులో భాగంగా బుధవారం యర్రగొండపాలెం మండలంలోని గుట్టపుసాల, చెర్లో తాండ,వేగినాటి కోటయ్య నగర్, గ్రామాల్లో దర్తి ఆబ జనబి జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చెంచు గిరిజనులకు వివిధ మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పిస్తూ సభలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి మంజునాథరెడ్డి మాట్లాడుతూ ఈ అభియాన్ ద్వారా చెంచు గిరిజనులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందించేందుకు 17 కేంద్ర మంత్రిత్వ శాఖల సమన్వయంతో మొత్తం 25 రకాల కార్యాచరణలు చేపట్టుతున్నామని వివరించారు. వీటిలో ఇళ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సేవలు, వ్యవసాయ సహాయం, రహదారి సదుపాయాలు, విద్య, హాస్టల్ వసతి, టెలికాం సేవలు, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు లేనివారిని గుర్తించి, అవసరమైన పత్రాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతినిధులతో, గ్రామస్థాయిలో ప్రజలతో వారం రోజుల్లో మరల సమావేశం ఏర్పాటు చేసి, అర్హతల ప్రకారం సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఏటిడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె నాగేశ్వరరావు, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రత్నంపేట లో సామూహిక అక్షరాభ్యాసం.

## ప్రధానోపాధ్యాయులు "సిహెచ్ జాన్ సుధాకర్"



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలలో చేరాలని ఏ ఒక్కరూ నిరక్షరాస్యులు కాకూడదని రత్నంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ జాన్ సుధాకర్ పిలుపు నిచ్చారు. కొయ్యూరు మండలం రత్నంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గ్రామస్తులు ఆధ్వర్యంలో బుధవారం విద్యారులు, తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారందరికి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ ఏం జాన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పిల్లవానికి విధిగా తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని తద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దితే భవిష్యత్ లో తమ పిల్లలకు బంగారు బాట వేసిన వారవుతారని ఆయన సూచించారు.ఈ పాఠశాలలో చేరిన వారందరికి ' తల్లికి వందనం "పథకం వర్తింప జేస్తామన్నారు. జూలై 5 నాటికి వారికి అకౌంట్ ప్రారంభించి వారిక్ పథకం వర్తింప జేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యయులు నూకాలమ్మ, పాఠశాల ఛైర్మెన్ పాటి నిధి కుమార్, వైఎస్ ఛైర్మెన్ పప్పల ఎర్రయ్యమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి మరువలేనిది




**యర్రగొండపాలెం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని అన్ని పాఠశాలల పరిధిలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు,అంగన్ వాడి లతో కలసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. బు ధవారం బుధవారం నూతనంగా అప్ గ్రేడ్ అయిన జడ్ పి హెచ్ గోళ్లవిడిపి,యంపిపియస్ గోళ్లవిడిపి పాఠశాలల పరిధిలో ప్రధానోపాధ్యాయులు బాలూ నాయక్,సి ఆర్ యం టీ శ్రీను ఉపాధ్యాయులు మరియు అంగన్ వాడీ లతో కలసి ఇంటింటికీ తిరిగి డ్రైవ్ నిర్వహించారు.డ్రైవ్ లో భాగంగా ప్రభుత్వ పథకాలు , తల్లికి వందనం, విద్యార్ది మిత్ర కిట్ , విద్యా సాంస్కృతిక కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. అయ్యాంబోట్ల పల్లిలో ఇంటింటికి తిరిగి గ్రామస్తులతో ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత , అభివృద్ధి కి తల్లిదండ్రుల పాత్ర , గురించి చర్చించి అవగాహన కల్పించారు. బడిబయట పిల్లలు లేకుండా చూడాలనీ , పనులకు పంపించకుండా పిల్లలను పాఠశాలకు పంపించాలని మార్గనిర్దేశం చేశారు. ఉపాధ్యాయుల కృషి వలన 65 మంది విద్యార్థులున్న స్కూలు నేడు వంద మంది విద్యార్థులతో కలకళలాడుతుందన్నారు. యోగాంధ్రా లో 100 శాతం పిల్లలను నమోదు చేయాలనీ , విద్యార్థులకు యోగాంధ్రా కార్యక్రమం ప్రతీరోజూ నిర్వహించి ఫుటోలు అప్ లోడ్ చేయాలని సూచించారు.ప్రతీ పాఠశాల పరిధిలో పిల్లల చేరికకు ఇంటింటికి డ్రైవ్ నిర్వహించాలని పాఠశాలలను బలోపేతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యంఇఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు బాలూ నాయక్ , ఉపాధ్యాయులు నాగేశ్వర నాయక్, బాబులు నాయక్,ఆంజనేయులు, జ్యోతిర్మయి సుబ్బారావు సిఆర్ యంటీ శ్రీను, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర నిత్యం కొనసాగాలి




- జ్ఞాన భారతి కార్యదర్శి, సీఈఓ జోహార్ ఖాన్
- జ్ఞాన భారతిలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం
- యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం -
ముస్సిపల్ కమిషనర్ ఎన్. రమేష్

**ఇచ్ఛాపురం, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** యోగాభ్యాసం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని, యోగాంధ్ర కార్యక్రమాలు నిత్యం కొనసాగాలని జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్ ఖాన్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో సామూహిక యోగా అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి వారు యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ప్రతిరోజు యోగా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవన శైలిలో యోగాను ఒక ముఖ్యమైన భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. యోగాతో శారీరిక మానసిక ప్రశాంతతను పొంది పరిపూర్ణ మైన ఆరోగ్యాన్ని సాధించగలుగుతామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ... ఎంతో ఉత్సాహంతో రాష్ట్రమంతా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతినిత్యం యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జ్ఞాన భారతి పాఠశాల విద్యార్థులు యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచి యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో... పాఠశాల ప్రిన్సిపాల్ ఐ బి పి, హెడ్ మిస్ట్రెస్ రశీదా సుల్తానా మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ , వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా, డి. రామచంద్రారెడ్డి,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం కార్యాలయ భవనంలో సమీక్షా సమావేశం





భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**శ్రీశైలం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం కార్యాలయ భవనములోని సమావేశమందిరం నందు జరిగినది. ఈ సమీక్షలో అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ మరింత మెరుగైన సేవలు అందించేందును ప్రతి విభాగం కూడా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఇందుకు తనవంతు కృషి చేయాలన్నారు.. ముఖ్యంగా క్యూలైన్ నిర్వహణ పకడ్బంధీగా ఉండాలన్నారు. నడవలేని వారు దివ్యాంగుల సౌకర్యార్థం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచాలన్నారు. దర్శనానికై చక్రాల కుర్చీ ఏర్పాట్లను పొందాలనుకునేవాడు ఆన్లైన్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఐటి విభాగాన్ని ఆదేశించారు. ఇప్పటికి క్యూకాంప్లెకు నందు బేబి ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు సదుపాయాన్ని భక్తులు వినియోగించుకునే విధంగా భక్తులలో అవగాహన. కలి గించాలన్నారు. క్యూకాంప్లెకు సి బ్బంది ఈ విషయమై తగు శ్రద్ధను కనబర్చాలన్నారు. క్యూకాంప్లెక్సులో వేచివున్న భక్తులకు కాలాతీతం కాకుండా నిరంతరం అల్పాహారం, మంచినీటిని అందిస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్ల వద్ద తగినంత స్థాయిలో శివసేవకులను, సే క్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయములో నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాలలో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు (ఎమర్జెన్సీ గేట్లు) సజావుగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు తర చర్యలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్సులోని మరియు క్యూలైన్లలోని మంచినీటి కుళాయిలు మరియు వాసు బేషన్స్ అన్ని కూడా వినియోగానికి అందుబాటులో ఉండాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. కాంప్లెక్స్ లోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరిచేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదాల వితరణ కూడా అనుకూలమైన పద్ధతిలో ఉండాలన్నారు. అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. అ న్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణ హాలులో రూడా అన్నప్రసాదాల వద్దన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు. నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అన్నప్రసాదవితరణలో కూడా శివసేవకులు సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. ఈ విషయమై శివసేవలకు కూడా అవగాహన కల్పించే విధంగా ఉండాలని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసులు సమీక్ష సమావేశంలో తెలిపారు

# యోగా డే తో రాష్ట్రఖ్యాతి ఇనుమడిస్తుంది : ప్రత్తిపాటి






యోగా దినోత్సవ నిర్వహణపై మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణతో రాష్ట్ర ఖ్యాతి ఖండాంతరాల్లో ఇనుమడిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం బీజేపీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ యోగాంధ్ర కార్యకలాపాల బాధ్యతలు ప్రభుత్వం ప్రత్తిపాటికి అప్పగించిన నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఆయన విశాఖపట్నంలోనే ఉండి యోగా డే నిర్వహణ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్ష సమావేశానంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చక్కటి సమన్వయంతో సీఎం ఆలోచనలకు కార్యరూపమిచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. 21న సాగర తీరాన జరిగే యోగా వేడుకతో నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతులపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ యోగాడే కు హాజరయ్యే వారు అధికారయంత్రాంగం సూచనల ప్రకారం నడుచుకొని, కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగనివిధంగా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. విశాఖపట్నం నగరవాసులందరూ ఈ కార్యక్రమంలో భాగమై, భారీ స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి 583 బస్సుల ద్వారా 26 వేల మంది కార్యక్రమానికి వచ్చేలా చూడాలని మంత్రి నారాయణ సూచించినట్టు ప్రత్తిపాటి తెలిపారు. యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇతర ప్రముఖులు హాజరవుతున్న%శీ%దున కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేసినట్టు, 326 కంపార్ట్మెంట్లకు గాను, 2,000 సీసీటీవీ కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్లు అమర్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు. సమీక్ష సమావేశంలో ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాజు, నజీర్, ఉషా కిరణ్ , సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రాము, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



## సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలం పురాణీపేట్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శిరం అనుసాగర్, దైడి.సురేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట.గణేష్, తోట.శివక్రాంతి, ఎల్లోల సాయమ్మ నాయకుల చేతుల మీదగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్దిదారులు మనసు పూర్తిగా అభినందించారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీరం అనుసాగర్, దైడి.సురేష్, తోట.గణేష్,తోట శివక్రాంతి,ఎల్లోల సాయమ్మ మల్లెల గంగయ్య, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారూ.

## టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జె.సి. జి తడ్కోల్ బాన్సువాడ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ .. టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జె.సి. బాలికల తాడుకోల్ బాన్సువాడ పాఠశాలను సందర్శించి పాఠశాల సౌకర్యాలను బుధవారం పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన పోషకాహారం గురించి అధికారులతో చర్చించారు. పాఠశాల పరిసరాలు , విద్యా వాతావరణాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో అమలవుతున్న సాధారణ ఆహార మెనూను పరిశీలించి మెనూ తప్పక పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలోబాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి రాజు, మండల విద్యాధికారి, జిల్లా సమీకరణాధికారి నాగేశ్వర రావు. పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి ని

# కలిసిన ఎంపీ సురేష్ షెట్కర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర సెక్రటేరియట్ లో కలిసి బుధవారం సత్కరించారు. ఆయన రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా మరిన్ని సేవలు అందించి, భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ ప్రయోజనాల కోసమే ప్రతి ఒక్కరు పాటుపడాలి.. అబ్జర్వర్




**వెల్దుర్తి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** టిడిపి పార్టీ ప్రయోజనాల కోసమే పాటుపడాలని టిడిపి పార్టీ అబ్జర్వర్ రామకృష్ణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపి శ్రేణులతో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ... రానున్న స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త 100 మంది ఓటర్లకు సమానంగా పనిచేయాలన్నారు. వెల్దుర్తి మండలంలో స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండి ప్రతి గ్రామంలో టిడిపి మద్దతు దారులు సర్పంచ్ పదవిని కైవసం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రతి ఎంపీటీసీ టిడిపి ఎంపీటీసీగా గెలుపొంది పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు మద్దతుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, టిడిపి మండల కన్వీనర్ టీ బలరాం గౌడ్, టిడిపి తెలుగు యువత నాయకులు సుధాకర్ గౌడ్, టిడిపి యువ నాయకులు రమకాంతరెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

**పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రం సన్నిధిలో యోగా చేయడం అదృష్టం**

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.**








**కర్నూలు/ఆదోని, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేతన ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. బుధవారం ఉదయం పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వారి సౌజన్యంతో ఆదోని సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగ మాసోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదోని సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన మంత్రాలయం సన్నిధిలో యోగా చేయడం ఒక అరుదైన అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనంలో యోగా ను భాగం చేసుకోవాలన్నారు. మారుతున్న జీవన శైలిలో ఒంటరితనం, ఒత్తిడి, ఎక్కువగా ఉండటం వలన అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉంటాయని వాటిని నియంత్రణ చేసేందుకు యోగా మంచి సాధనమన్నారు అందుకు గాను మనం మన జీవనశైలిలో యోగా ను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో హ్యాపీ లివింగ్ లో భాగంగా యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యమైన జీవితాన్ని జీవించాలని కోరారు. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుభుదేంద్ర తీర్థులు స్వామి వారు మాట్లాడుతూ యోగా యావత్ మానవాళికి సంబంధించిన పక్రియ అన్నారు. ప్రతి ఒక్క జీవి ఆయుషు నియంత్రించుకోవడానికి యోగా అవసరం అవుతుందని, కొన్ని వేల వందల సంవత్సరాల క్రితం ఋషులు, మునులు ఆచరణ చేయడం ద్వారా ఆయుషును పెంచుకున్నారన్నారు... వారి ఆచరణలను ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొని ప్రతి ఒక్క మానవాళి జీవితా ఆరోగ్య ఆయుషును పెంపొందించడం కొరకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశ సంస్కృతిని విశ్వప్రపంచానికి తీసుకెళుతున్న గొప్ప కార్యక్రమం యోగా కార్యక్రమం అన్నారు. యోగా చేయడం ద్వారా శరీరాన్ని, శ్వాసని, అవయవాలను, మనసును ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చునన్నారు.. ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను అన్నారు.. కార్యక్రమం అనంతరం ఆయుష్ డాక్టర్స్ ప్రసాద్, మునిస్వామి, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, యోగా మాస్టర్స్ కు ఆదోని సబ్ కలెక్టర్ శాలువాతో సన్మానించారు... కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది








**జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవచ్చు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**అహోబిలం/నంద్యాల, జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం అహోబిలం పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన 2025 యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మన దేశంలో పుట్టిన యోగాను175 దేశాల్లో అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రాచుర్యం వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజులపాటు యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహలు, అహోబిలంలలో నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం రోజు పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని టేక్కే మార్కెట్ యార్డులో 5200 మంది ప్రభుత్వ ఉద్యోగులందరిచే థిమాటిక్ యోగాను కూడా విజయవంతంగా పూర్తి చేసామన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్న నేపథ్యంలో...జిల్లాలో 7.60 లక్షల మంది యోగా దినోత్సవంలో పాల్గొనడానికి యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన వ్యక్తులు గ్రామ, వార్డు సచివాలయ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన 5 వేల ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 5 వేల మంది యోగ శిక్షకులను తయారుచేసి వారి ద్వారా యోగాసనాలు నేర్పించడం జరుగుతోందన్నారు. మానవ దైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని పూర్తి స్థాయిలో అధిగమించేందుకు యోగ ద్వారానే సాధ్యమై మానసిక ధైర్యం సమకూరే అవకాశం ఉంటుందన్నారు. యోగా పోటీలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించిన బనగానపల్లె టీం వారు చేసిన యోగ స్కిట్ కు బహుమతి రావడంతో పాటు యోగ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోకు ప్రథమ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున యోగ శిక్షణ ఇచ్చిన పతంజలి, రామకృష్ణ మిషన్, నేచర్ గురువులు చక్కగా యోగాలో శిక్షణ ఇచ్చిన యోగ గురువులకు, కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకున్న వ్యక్తులందరూ ఈ నెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని జెసి సూచించారు. అహోబిలంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బందికి అధికారులకు జెసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు యోగా చైతన్యమండలి గురువు దామోదర్ కుమార్ రెడ్డి, వారి బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం సీఈఓ సౌందర్య రాజన్, ఆలయ ప్రధాన పూజారి రమేష్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాధ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అన్ని కేంద్రాలలో యోగాను ఘనంగా నిర్వహించండి

**ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కె.విజయనంద్...**

**కర్నూలు కలెక్టరేట్ జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం సాయంకాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలో 1,28,000 రిజిస్టర్ కాబడిన ప్రదేశాలలో యోగ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని , ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లాలోని యోగా నిర్వహించే స్థలాలకు అవసరమైన వసతులు , సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం 7 గంటలకు అన్ని గ్రామ మండల జిల్లా కేంద్రాలలో ప్రోటోకాల్ ప్రకారం యోగ నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 2 కోట్ల 17 లక్షల మంది యోగ చేయటానికి నమోదు చేసుకున్నారని ఇందులో మూడు రోజులు వరుసగా యోగ లో పాల్గొన్న వారికి పార్టిసిఫికేషన్ సర్టిఫికెట్లు ఆన్లైన్ , వాట్సప్ ద్వారా అందజేసే చర్యలు తీసుకోవాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమావేశంలో హాజరైన అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ... ప్రతి స్కూలు , కాలేజీ లలో జరిగే యోగ కార్యక్రమానికి ఒక ప్రభుత్వ ఉద్యోగిని తప్పక నియమించి అతని ద్వారా సమాచారాన్ని సేకరించుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, సీఈఓ సెట్కూర్ వేణుగోపాల్, ఆర్డిఓ సందీప్ కుమార్ ,డీఈవో శ్యాముల్ పాల్, సీఈవో జిల్లా పరిషత్ నాసర రెడ్డి, డి ఎస్ డి ఓ భూపతిరావు, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, మెప్మా పిడి నాగ శివలీల , వైద్య అధికారులు , ఆయుష్ అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం




**1127 మందికి రూ.2.42 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ**

**పంటల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలక పాత్ర**

**80 శాతం సబ్సిడీ తో డ్రోన్ లు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**



**కర్నూలు ప్రతినిధి జూన్ 18 (అఖండ భూమి న్యూస్):** రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 1127 మంది రైతులకు రూ.2.42 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంటల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వ్యవసాయం లో అభివృద్ధి, రైతులకు సాగు ఖర్చు తగ్గించడం, కార్మిక కొరతను తగ్గించడం వంటి అంశాల్లో యంత్ర పరికరాలు ఉపయోగపడతాయన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 2024 - 2025 ఆర్థిక సంవత్సరం లో సంబంధించి 314 గ్రామాల్లో 1127 మంది చిన్న, సన్న కారు రైతులకు రూ. 2.42 కోట్ల సబ్సిడీ మొత్తంతో వ్యవసాయ పరికరాలను అందచేసిందన్నారు.. బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, రోటవేటర్స్, పవర్ వీడర్స్, బండ్ ఫార్మర్స్ తదితర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిని వ్యవసాయంలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆన్లైన్ లిస్ట్ లో ఉండే పరికరాలే కాకుండా ఇంకా ఇతర పరికరాల అవసరం ఉంటే చెప్పాలని కలెక్టర్ రైతులతో చెప్పారు..అవసరం ఉంటే ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాలో 35 డ్రోన్ ల ఏర్పాటు లక్ష్యంగా ఉందని, ఒకవేళ అంతకంటే ఎక్కువ మంది రైతులు ముందుకు వస్తే, వారితో గ్రూప్స్ ఏర్పాటు చేసి వారి నుండి దరఖాస్తులను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కి సూచించారు. డ్రోన్ స్ప్రేయర్ లను రైతులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు... డ్రోన్ స్ప్రేయర్ ల ద్వారా రైతులకు చేకూరుతున్న లబ్ధి గురించి ఇతర రైతులలో కూడా అవగాహన కల్పించే విధంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడి ఎవరికి డ్రోన్ స్ప్రేయర్ అవసరం ఉందో తెలుసుకోవాలన్నారు. ఖరీఫ్ ప్రారంభమైంది, వర్షాలు పడుతున్నాయి, పంటలు వేసుకుంటున్నారా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేయడం వల్ల చాలా ఉపయోగం ఉంటోందని తెలిపారు. అనంతరం వ్యవసాయ యాంత్రీకరణ కింద 1127 మంది చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు ఖర్చు చేసిన 2 కోట్ల 42 లక్షల 30 వేల 310 రూపాయల మెగా చెక్కును కలెక్టర్ రైతులకు అందచేశారు. 2025- 26 సంవత్సరానికి సంబంధించి జిల్లాకు 35 డ్రోన్లను లక్ష్యంగా నిర్ణయించగా 11 డ్రోన్లకు మంజూరు కాగా, దేవనకొండ మండలానికి చెందిన బిస్మిల్లా గ్రూపుకు డ్రోగో కంపెనీకి చెందిన డ్రోన్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. డ్రోన్ ధర 9.8 లక్షలు కాగా, 80% రాయితీపై డ్రోన్ ను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, డ్రోగో కంపెనీ జి ఎం చాండ్ బాషా, రైతులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559